మహిళా సంఘాలకు జాతీయ స్థాయి గుర్తింపు

సుభాష్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన స్వయం సహాయక సంఘాలు జాతీయస్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నాయి. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి చేతుల మీదుగా డీఆర్‌డీవో సాయగౌడ్ అవార్డును అందుకున్నారు. జక్రాన్‌పల్లి, ఆర్మూర్ సమాఖ్యలకు ప్రథమ, ద్వితీయ అవార్డులు దక్కాయి. జక్రాన్‌పల్లి సమాఖ్యకు రూ.40వేలు, ఆర్మూర్ సమాఖ్యకు రూ.20వేలు అందజేశారు.


రేణుక ఎల్లమ్మ విగ్రహానికి అభిషేకం చేస్తున్న భక్తులు

అమ్మలగన్న అమ్మ..

- పెద్దంగంటి ఎల్లమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠ ప్రారంభం
- భక్తిశ్రద్ధలతో ఊరేగింపు, జలాభిషేకం

8


వేంకటేశ్వర స్వామి ఊరేగింపులో మహిళల మంగళహారతులు

దేవాది దేవా.. శ్రీ వేంకటేశా..

- చొక్కయ్య గుట్టపై ప్రారంభమైన ఉత్సవాలు
- మంగళహారుతులు, భాజా భజంత్రీలతో స్వామి ఊరేగింపు

8


జైతాపూర్‌లో మహాలక్ష్మి ఆలయంలో యాగం నిర్వహిస్తున్న భక్తులు

మహాలక్ష్మీ నమోస్తుతే..

- జైతాపూర్‌లో శ్రీ మహాలక్ష్మి ఆలయ మొదటి వార్షికోత్సవం
- ఘనంగా కుంకుమ పూజలు, అన్నదానం



వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- తహసీల్దార్ కార్యాలయం, రైతు వేదిక, కొనుగోలు కేంద్రాల సందర్శన
- భూ భారతి దరఖాస్తులపై అధికారులతో సమీక్ష
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులపై ఆరా

డొంకేశ్వర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి.. ఎంతమందికి నోటీసులు ఇచ్చారు.. క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియకు అనుగుణంగా ఆన్‌లైన్లో అన్ని అంశాలను అప్లోడ్ చేశారా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియను చేపడుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు

మిగతా 8వ పేజీలో...



టీచర్ ఉద్యోగం వచ్చిందంటే చాలు ఇక జీవితంలో కాలుమీద కాలేసుకుని హాయిగా బతికేయొచ్చు అనుకునేవారు చాలా మంది. ఉదయం స్కూల్‌కి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చి హాయిగా జీవితాన్ని గడిపేయవచ్చనే భావన చాలా మంది సామాన్య ప్రజలలో నాటుకుపోయింది. ఇక సెలవుల సంగతి తెలిసిందే. ఆదివారంతో సహా ప్రతి పండగకి సెలవే. దసరా, సంక్రాంతి, వేసవి సెలవులు అదనంగా ఉండనే ఉంటాయి. అందుకే టీచర్ ఉద్యోగం అనేది ప్రతి ఒక్కరి కలగా ఉంటుంది. అయితే ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో సమీకరణలు మారిపోతాయేమోనన్న భయం ఉపాధ్యాయుల్లో ఉంది. ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) పాస్ అవ్వాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల ఇచ్చిన తీర్పును మెజార్టీ ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతున్నారు.

పిల్లలకు అక్షరాభ్యాసం..

టీచర్లకు టెట్ అభ్యాసం

ఉపాధ్యాయులకు అర్హత పరీక్ష కష్టాలు

- ఓ వైపు విద్యార్థులకు పాఠాలు.. మరో వైపు ప్రిపరేషన్
- జిల్లాలో 5,200 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు
- టెట్ రాయనున్న 3వేలకుపైగా టీచర్లు
- మరో 4వేల మంది నిరుద్యోగులు
- ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు అర్హత తప్పనిసరి
- ఉత్తీర్ణత సాధించడానికి రెండేళ్ల గడువు
- ఇటీవలే మార్గదర్శకాలు జారీ చేసిన ఎన్‌సీటీఈ
- 2010కు ముందు నియమితులైన వారిలో టెన్షన్
- ఈ నెల 29 వరకు దరఖాస్తుల స్వీకరణ

నిజామాబాద్, నవంబరు 21, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి పలు మార్పులు చేశారు. విద్యార్హతలతో పాటు వృత్తిసామర్థ్యాలను మరింతగా పరీక్షించి నాణ్యమైన అభ్యర్థులను ఎంపిక చేయాలనే ఉద్దేశ్యంతో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)ను ప్రవేశపెట్టారు. సెప్టెంబరు 1న ప్రభుత్వ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి అని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పు, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సీటీఈ) విడుదలచేసిన మార్గదర్శ కాల ప్రకారం టెట్ అర్హత తప్పనిసరి కావడంతో ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొంటుంది. విధుల్లో కొనసాగాలన్నా... పదోన్నతి పొందాలన్న టెట్ ఉత్తీర్ణతకు రెండేళ్ల గడువు విధించడం ఆందోళనకు గురిచేస్తోంది.

రివ్యూ పిటిషన్‌కు వినతి..

2012 డీఎస్‌సీ ద్వారా ఎంపికైనవారు టెట్ అర్హత కలిగి ఉన్నారు. అంతకముందు బీఈడీతో పరీక్షలు రాసి ఉద్యోగం చేరిన వారికి టెట్ లేకపోవడంఅయోమయంలో పడేసింది. ఉద్యోగ విరమణకు దగ్గరున్న ఉపాధ్యాయులు పదోన్నతుల పొందాలనుకునే టీచర్లను నిరాశ గురిచేస్తుంది. అయితే సుప్రింకోర్టు తీర్పు, ఎన్‌సీటీఈ మార్గదర్శకాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి. తమిళనాడు, కేరళ లాంటి రాష్ట్రాల్లో మాదిరి తెలంగాణ ప్రభుత్వం టెట్‌పై సుప్రీం కోర్టులో రివ్యూపిటిషన్ వేయాలని కోరుతున్నాయి.

900 లోపు మంది మాత్రమే అర్హత..

జిల్లాలోని బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ డివిజన్‌ల పరిధిలో 600లకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీల భర్తీకి రానున్న టెట్ ముఖ్య భూమిక పోషించనుంది. జిల్లాలో 1168 పీఎస్, యూపీఎస్, ఉన్నత పాఠశాలల పరిధిలో 5200లకు పైగా ప్రభుత్వ ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. ఇందులో జిల్లాలో 2010కి ముందు చేరిన 4వేల మందికి పైగా ఉపాధ్యాయులకు టెట్ రాయడం తప్పని సరి. వీరిలో ఇప్పటి వరకు 2017,2024 డీఎస్సీల ద్వారా నియమితులైన 900 మంది మాత్ర మే టెట్ అర్హత సాధించినట్లు తెలుస్తోంది. మిగతా 3వేల మంది అర్హత పరీక్ష ద్వారా తమ భవిష్యత్తును పరీక్షించుకోనున్నారు. టెట్ రాయాల్సిన

మిగతా 8వ పేజీలో...


సమీక్షలో మాట్లాడుతున్న సీపీ

పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

- సీపీ సాయి చైతన్య

బోధన్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్ పరిధిలోని సంబంధిత పోలీస్ స్టేషన్‌లలో సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు పూర్తి చేయాలని సీపీ సాయి చైతన్య అన్నారు. శుక్రవారం బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోక్సో, గ్రేవ్ కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలన్నారు.

మిగతా 8వ పేజీలో...


సీపీకి ఫిర్యాదు చేస్తున్న ఎక్సైజ్ సీఐ స్వప్న

డబ్బులివ్వాలని ఎక్సైజ్ సీఐకి బెదిరింపులు

- సీపీకి ఫిర్యాదుతో కేసు

సుభాష్‌నగర్, నవంబరు 21, (ఆంధ్రజ్యోతి): భారీగా డబ్బులు ఇవ్వాలని, లేకుంటే ఏసీబీకి ఫిర్యాదు చేస్తానంటూ బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న ఓ వ్యక్తిపై ఎక్సైజ్ సీఐ స్వప్న పోలీసు కమిషనర్ సాయిచైతన్యకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. ఎస్టీఎఫ్ విభాగంలో గతంలో విధులు నిర్వహించిన సీఐ స్వప్నను ఇటీవల నిజామా బాద్ ఎక్సైజ్ స్టేషన్ సీఐగా బదిలీ చేశారు. మద్యం షాపుల దరఖాస్తులు, డ్రాల్లో బీజీగా ఉన్న సమయంలో తెలంగాణ కల్లుగీత వృత్తిసంఘం అధ్యక్షుడిగా చెప్పుకొని దానయ్యగౌడ్ అనే వ్యక్తి

మిగతా 8వ పేజీలో...


చేపపిల్లలను చెరువులో వదులుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి

మోపాల్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే కాదు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా పేదల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని కులాస్‌పూర్ పెద్ద చెరువులో చేప పిల్లలను రాష్ట్ర మత్స్యశాఖ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగపుత్రుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం 100శాతం సబ్సిడీపై చేప పిల్లలను అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, తహసీల్దార్, మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



దిద్దుబాటలో.. ఆర్టీసీ

- బస్సుల్లో అగ్ని నిరోధక పరికరాలు, హ్యామర్ల బిగింపు
- ప్రస్తుతం రాజధాని, సూపర్‌లగ్జరీల్లో ఏర్పాటు
- త్వరలో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లలో
- ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లలో కానరాని కిట్లు

సుభాష్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు జిల్లా అధికారులు, రోడ్డు రవాణా సంస్థ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. బస్సుల్లో అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే నివారించేందుకు జాగ్రత్తలు తీసుకుంటోంది. నిజామాబాద్ రీజియన్ పరిధిలోని ఆరు డిపోల్లో సుమారు 633 బస్సులు రోజువారీగా ప్రయాణిస్తున్నాయి. ఇందులో లహరి బస్సులు 8, రాజధాని 24, సూపర్ లగ్జరీ 67 బస్సులు, ఎలక్ట్రిక్ బస్సులు 80 ఉన్నాయి. ఇప్పటికే వీటిలో అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఏర్పాటు చేశారు. కొన్ని ప్రమాదాలు ముఖ్యంగా ఇంజన్, ఎలక్ట్రిక్ సమస్య ల వల్ల మంటలు చెలరేగుతున్నాయి. దీంతో ఆర్టీసీ అధికారులు నూతన పద్ధతిలో ఫైర్‌సేఫ్టీ సిస్టమ్‌ను అమర్చారు. ఈ పద్ధతులను లహరి ఏసీ, స్లీపర్, రాజధాని వంటి ఆధునిక బస్సులలో ప్రత్యేకంగా అమర్చారు. ఏ పరి స్థితుల్లోనైనా మంటలు అంటు కోగానే బస్సులోని అలారం మోగి ఆటోమెటిక్‌గా అగ్ని ప్రమాద నిరోధక పరికరాల నుంచి వాయువు వెలువడి అగ్ని వ్యాప్తి చెందకుండా నిరోధిస్తోంది. ప్రయాణికులను అప్రమత్తం చేయడానికి ఫైర్ అలారం సదుపాయాన్ని కల్పించారు. త్వరలోనే పల్లె వెలుగు నుంచి రాజధాని వరకు అన్ని బస్సుల్లో సేఫ్టీ పరికరాలను ఏర్పాటు చేయనున్నారు.

హ్యామర్ల (సుత్తెలు) ఏర్పాటు

బస్సు ప్రమాదాల్లో అత్యవసర సమయాల్లో బయట పడేందుకు ఎగ్జిట్ డోర్లు ప్రతి బస్సులో ఉంటాయి. వీటిని తీసేందుకు మాత్రం ఇదివరకు హ్యామర్లు (సుత్తెలు) అందుబాటులో ఉండేవి కావు. ప్రస్తుతం కర్నూల్ ప్రమాదం జరిగిన అనంతరం ప్రతి బస్సులో హామర్ల ఏర్పాటుకు అధి కారులు కృషిచేస్తున్నారు. ఇప్పటికే రాజధాని నుంచి సూపర్ లగ్జరి బస్సుల వరకు అన్నింటిలో హామర్లను ఏర్పాటు చేశారు.

మిగతా 8వ పేజీలో...

ప్రమాదాల నివారణకు చర్యలు : టి. జోత్స్న, ఆర్టీసీ ఆర్ఎం



బస్సుల్లో ప్రమాదాల నివారణకు యాజమాన్యం అన్ని చర్యలు చేపట్టింది. అన్ని బస్సుల్లో త్వరలో ఫైర్ నిరోధక పరికరాలను ఏర్పాటు చేస్తాం. వీటితోపాటు అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లడానికి హామర్లను కూడా అందుబాటులో ఉంచుతున్నాం. ఫస్ట్ ఎయిడ్ కిట్లను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

కేటీఆర్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే తప్పుడు కేసులు

- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి

సుభాష్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే తప్పుడు కేసులతో వేధింపులకు గురిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకి వస్తాడన్నారు. కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నాయని అన్నారు. బీసీలకు ఉపయోగపడే 42శాతం రిజర్వేషన్‌లు కల్పించడం వంటి బిల్లును ఆమోదించడానికి మనసురాని గవర్నర్‌లు బీజేపీ పెద్దల ఆదేశాలు పాటిస్తూ రాజకీయ ప్రత్యర్థులను అణచివేసే కేసులకు మాత్రం అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు. ఫార్ములా-1తో కేటీఆర్ పెట్టుబడులు తెస్తే రేవంత్‌రెడ్డి అందాల పోటీతో రాష్ట్రాన్ని అంగట్లో పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, సీనియర్ నాయకులు ప్రభాకర్, సత్యప్రకాష్, సుజీత్‌సింగ్ ఠాకూర్, పోల సుధాకర్, మెట్టు సంతోష్, అభిలాష్, రమేష్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు 90 రోజుల ప్రణాళిక

- ప్రిన్సిపాళ్ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి

8

క్రైం సమాచారం

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

దోమకొండ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన బ్రమయ్యగారి సౌమ్య(32) ఆర్యోగం బాగలేదని ఇంట్లో దులానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై స్రవంతి శుక్రవారం తెలిపారు. సౌమ్యకు 2018లో వివాహమై 2019లో భార్యాభర్త మధ్య గొడవలు కావడంతో విడాకులు తీసుకొని దోమకొండలోని తన తల్లి గారింటి వద్దనే ఉంటుంది. గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన చున్నీతో ఉరేసుకుంది. మృతురాలి తల్లి రాజమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అదుపు తప్పి లారీ బోల్తా

కోటగిరి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండల కేంద్రంలోని చెక్‌పోస్ట్ వద్ద గురువారం రాత్రి అదుపు తప్పి ఊక లారీ బోల్తా పడింది. కోటగిరి నుంచి మహారాష్ట్రలోని దెగ్లూర్ వైపు ఊకతో వెళ్తున్న లారీ ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించే క్రమంలో అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

దొంగల అరెస్టు

ముప్కాల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలంలోని హరిహర ఎలక్ట్రానిక్ షాపులో చోరీ నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బాల్కొండ సర్కిల్ ఆఫీస్‌లో ఎస్సై శైలేందర్‌తో కలిసి చోరీ వివరాలను వెల్లడించారు. ఈ నెల 18న యజమాని నిఖిల్ దుకాణానికి తాళం వేశారు. మరుసటి రోజు ఉదయం వచ్చి చూడగా.. వెనుక షెడ్డు ధ్వంసం చేసినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీం సేకరించిన వివరాలతో దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ద్వారా ఇద్దరు నిందితులను సుంకెట్ తేజ, మీసాల అజయ్‌గా గుర్తించారు. నిందితులను పట్టుకొని విచారించగా చేసిన నేరం చేసినట్లు అంగీకరించారు. మెండోర మండలం సోన్‌పేట్‌కు చెందిన అజయ్, తేజ ద్విచక్రవాహనంపై వచ్చి టీవీలు, రైస్‌కుక్కర్‌లు, ఫ్యాన్‌లు, గ్రైండర్‌లతో కలిపి 11 వస్తువులను దోచుకెళ్లినట్లు చెప్పారు. చోరీకి ఉపయోగించిన బైక్‌ను సీజ్ చేసి దొంగిలించిన వస్తువులను రికవరీ చేశారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించారు. సుంకెట్ తేజ తరచూ దొంగతనాలు చేస్తాడని దర్యాప్తులో తేలిందని సీఐ తెలిపారు. గతంలో బాల్కొండ బైపాస్‌లోని ఈ కాం ఎంటర్‌ప్రైజెస్‌లో చోరీకి పాల్పడ్డాడన్నారు.

గంజాయి విక్రయదారులకు రిమాండ్

నిజామాబాద్ రూరల్, నవంబరు 21, (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రలోని నాందేడ్‌లో గంజాయి కొని, రైలులో నిజామాబాద్‌కు తీసుకొచ్చి విక్రయిస్తున్న ఏడుగురు సభ్యుల ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు వివరాలను సీఐ వెల్లడించారు. ఈనెల 20న(గురువారం) మధ్యాహ్నం మోపాల్ మండలం కంజర శివారులో గంజాయి అమ్ముతున్నారన్న నమ్మదగిన సమాచారం మోపాల్ పోలీసులకు వచ్చింది. దాంతో ఎస్సై సుశ్మిత తన బృందంతో తనిఖీలు నిర్వహించారు. కంజర శివారులో ముగ్గురు యువకులు అనుమానాస్పదంగా సంచరిస్తూ కనిపించారు. అమీర్‌ఖాన్(21), షేక్ అఫ్రోజ్ (23), శివతేజ (20) ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా వారే గంజాయి అమ్ముతున్నామని అంగీకరించారు. వారిని విచారిస్తే నాందేడ్‌లో గంజాయి కిలో కొనుగోలుచేసి, దాన్ని నిజామాబాద్‌కు ట్రైన్‌లో తీసుకుని వచ్చినట్లు తెలిపారు. నాందేడ్‌లో గంజాయిని కొని నిజామాబాద్ తీసుకువచ్చి 5గ్రాముల చొప్పున కవర్లలో ప్యాక్‌చేసి రూ.200, రూ.300లకు విక్రయిస్తున్నట్లు వివరించారు. యువకులను టార్గెట్‌గా చేసుకుని విద్యార్థులకు, మైనర్లకు కూడా అమ్ముతున్నట్లు అంగీకరించారు. మోపాల్ పోలీసులు వీరి వద్ద ఉన్న 1.2 కిలోల గంజాయి, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మోపాల్ ఎస్ఐ స్వప్న బృందం నాందేడ్ వెళ్లి వీరికి గంజాయి విక్రయించిన షేక్ ఇమ్రాన్(21), మిర్జా జుబేర్‌బేగ్(26), అముల్ చౌరాసీ(19), షేక్ షేర్‌ఖాన్(27)ను అదుపులోకి తీసుకుని వారిని నిజామాబాద్ తీసుకువచ్చారు. వీరిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించామన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో పలువురికి జైలు

భిక్కనూరు, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఎస్సై అంజనేయులు శుక్రవారం తెలిపారు. మండలకేంద్రానికి చెందిన సత్తూరి వెంకటేశం డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడగా.. కామారెడ్డి సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టీ.చంద్రశేఖర్ ఒక రోజు జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించారన్నారు.

ముప్కాల్: ముప్కాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి 4రోజుల జైలుశిక్ష విధించారని ఎస్సై రజనీకాంత్ శుక్రవారం తెలిపారు. ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామానికి చెందిన దాసరి చిన్న నర్సయ్యకు కౌన్సెలింగ్ ఇచ్చి.. కోర్టులో హాజరుపర్చగా ఆర్మూర్ కోర్టు మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారన్నారు.

ఇసుక నిల్వల స్వాధీనం

ఏర్గట్ల, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బట్టాపూర్‌లో అక్రమంగా డంప్ చేసిన 14 ట్రాక్టర్‌ల ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. గురువారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఇసుక డంప్‌లను గుర్తించి రెవెన్యూ అధికారులకు శుక్రవారం సమాచారం అందించారు. సీజ్ చేసిన ఇసుకను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా అందజేసినట్లు తహసీల్దార్ వెల్లడించారు.

ముప్కాల్ : బాల్కొండ మండలంలోని వన్నెల్ (బి) శివారులో వరద కాలువ నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్న జేసీబీ, రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై శైలేందర్ శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రి వరద కాలువ నుంచి మొరం తరలిస్తున్నట్లు సమాచారం మేరకు వాహనాలను పట్టుకొని సీజ్ చేసి మైనింగ్ అధికారులకు అప్పగించామన్నారు.



గల్లీలో.. కుక్కలు ఇళ్లలోకి.. కోతులు

- ఆర్మూర్‌లో తీవ్రమైన సమస్య
- తరచూ ప్రజలపై దాడులు
- పట్టించుకోని అధికారులు

ఇంట్లోని వస్తువులు బయటపెట్టాలన్నా.. ఇంట్లో నుంచి అడుగు బయటకు వేయాలన్నా ప్రజలు జంకే పరిస్థితి నెలకొంది. బడికి బయలుదేరిన పిల్లలు, పనికి వెళ్లిన పెద్దలు, దుకాణాలకు వెళ్లే వృద్ధులు ఎలా తిరిగొస్తారోననే భయం ఆర్మూర్ డివిజన్‌లో నెలకొంది. ఇంట్లో ఉంటే కోతుల బెడద.. బయటకొస్తే కుక్కలు దాడులకు పాల్పడుతున్నాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా అధికార యంత్రాంగం పట్టింపు లేకుండా ఉందని వాపోతున్నారు. - ఆర్మూర్ టౌన్

మచ్చుకు కొన్ని ఘటనలు..

మూడేళ్ల కిందట పెద్దబజార్‌కు చెందిన చిన్నారికి కుక్క కరిస్తే చందాలు పోగుచేసి హైదరాబాద్‌లో చికిత్స చేయించగా ప్రాణపాయం తప్పింది. ఇటీవల బాల్కొండకు చెందిన ఓ చిన్నారి కుక్కకాటుకు గురై లక్షణాలతో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచింది.ఆర్మూర్‌లోని సిద్ధుల గుట్ట ప్రాంతంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల భవనానికి జాలీలలు లేక కోతులు తరగతి గదుల్లోకి వెళ్తున్నాయి.సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పక్కనున్న ఇంటర్ బాలికల కళాశాలతో పాటు, బాలికల వసతి గృహ విద్యార్థినులు కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నాయి.

గతంలో చర్యలు..

గతంలో మునిసిపల్ పరిధిలోని కుక్కలను కొంత మేర జిల్లాకేంద్రంలోని ఏబీసీ సెంటర్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించగా.. మరికొన్ని అలాగే మిగిలిపోయాయి. గల్లీలో తిరిగే కుక్కలకు పచ్చి మాంసం దొరకడంతో వాటిని తిని రోగాల బారిన పడి వేరే వాటికి వ్యాధిని అంటిస్తున్నాయి.

కుక్కల నియంత్రణకు చర్యలు చేపడతాం..

మునిసిపల్ పరిధిలో కొన్ని కుక్కలను పట్టుకొని ఏబీసీ సెంటర్‌కు తరలించి, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించాం. ఇప్పటికి సమస్య ఉందని మా దృష్టికి వచ్చింది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.
- రాజు, మునిసిపల్ కమిషనర్



ఫకీరాబాద్‌లో సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై తిరుపతి

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

నవీపేట,నవంబరు21(ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని ఎస్సై తిరుపతి పేర్కొన్నారు. మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధిలోని ఫకీరాబాద్‌లో శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి మాట్లాడుతూ.. ప్రధాన రహదారికి ఇరువైపులా, గ్రామంలోని పలు కూడళ్లలో సీసీ కెమెరాలను వ్యాపారస్థులు, గ్రామస్థులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఉంటే ఎలాంటి ఘటనలు జరిగినా నేరస్థులను సులువుగా పట్టుకోవచ్చన్నారు. వారంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటామని గ్రామస్థులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్సై మోహన్‌రెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.



సుంకినిలో నిరసన తెలుపుతున్న రైతులు

కొనుగోలు చేసిన సోయాను తరలించాలి

కోటగిరి,నవంబరు21(ఆంధ్రజ్యోతి): తూకం వేసిన సోయా పంటను తరలించాలని రైతులు పోతంగల్ మండలంలోని సుంకినిలో శుక్రవారం నిరసన తెలిపారు. పోతంగల్ సొసైటీ ఆధ్వర్యంలో 20రోజుల క్రితం సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభించారని.. ఇపక్కటి వరకు 8 లారీల పంటను కొనుగోలు చేసినా కేవలం ఒకే లారీని మార్క్‌ఫెడ్‌కు తరలించారని పేర్కొన్నారు. మిగిలిన సోయా తూకం వేసిన చోటే ఉండిపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడంతో దళారులకు అమ్ముకోవాల్సి వచ్చిందని ఇప్పుడేమో ఇలా ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు సమస్యపై దృష్టి సారించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు దిగంబర్‌పటేల్, గంగారాం, పోశెట్టి, శంకర్, లాలయ్య పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

ఆర్మూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): పెర్కిట్‌లోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో ఎంపీహెచ్‌డబ్ల్యూ(మల్టీపర్పస్, హెల్త్‌వర్కర్ మహిళలు) రెండేళ్ల ఉచిత నర్సింగ్ శిక్షణ(డేస్కాలర్)కు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రాంగణం అధికారి, జిల్లా మేనేజర్ పి.ఇంద్ర సూచించారు. 18-35 ఏళ్ల మహిళలు, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ హైదరాబాద్ పేరిట రూ.200 రిజిస్ట్రేషన్ రుసుంతో డీడీ తీసి ఆన్‌లైన్ దరఖాస్తు పత్రానికి జత చేయాలన్నారు. వాటిని ఈనెల 25వ తేదీలోపు పెర్కిట్‌లోని మహిళా ప్రాంగణంలో అందజేయాలన్నారు. దరఖాస్తుదారులు 10వ తరగతి, ఇంటర్ మోమోలు, ఆధార్‌కార్డు, కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాలు, తెల్ల రేషన్ కార్డు, ప్రభుత్వ వైద్యుడు ధ్రువీకరించిన ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్, 4-10వ తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్, 6పాస్‌పోర్టు ఫొటోలతో దరఖాస్తు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 7660022520, 8790200180, 7660022591 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

రుద్రూరు,నవంబరు21(ఆంధ్రజ్యోతి): మండలంలోని సులేమాన్‌నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాకాసిపేట్ లయన్స్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణుడు సతీష్ 54 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 17మందికి మోతిబిందు ఉన్నట్లు గుర్తించారు. వారిని ఆపరేషన్ నిమిత్తం బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రికి రెఫర్ చేశారు. అవసరమైన రోగులకు కంటి చుక్కల మందులు, నొప్పుల మాత్రలను ఉచితంగా అందజేశారు. ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కేవీ మోహన్, జిల్లా చైర్మన్ శ్యామ్ సుందర్ పహాడే, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, సభ్యులు సాగర్, మల్లేష్, క్యాంప్ ఇన్‌చార్జి హన్మంత్ రావు, మాజీ సర్పంచ్ షేక్ ఖాదర్, లింగంగౌడ్ ఉన్నారు.

స్థానిక ఎన్నికలను శాంతియుతంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై కే.సందీప్

భీమ్‌గల్ రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని ఎస్సై కే.సందీప్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మెండోరా, బాబానగర్‌లోని పోలింగ్ కేంద్రాలను ప్రరిశీలించి అక్కడ సదుపాయాలు, తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఓటు చాలా విలువైనదని, ప్రలోభాలకు గురిచేసి ఓటు వేయాలని బెదిరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

జక్రాన్‌పల్లి: స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రజలు కృషి చేయాలని ఎస్సై జి.మహేష్ పేర్కొన్నారు. శుక్రవారం చింతలూర్‌లో పోలింగ్ కేంద్రాలను ఎస్సై స్థానిక అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. స్థానిక రాజకీయ పరిస్థితులు ఎన్నికల సమయంలో ఏర్పడే సమస్యల వంటి అంశాలపై గ్రామస్థులతో సమావేశమై వివరాలు సేకరించారు. గ్రామాల్లో ఏవైనా ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్సై జి.మహేష్

ఘనంగా పోచమ్మ ఊరేగింపు



పెద్ద పోచమ్మ ఊరేగింపులో పాల్గొన్న బోధన్ పట్టణ పెద్దలు

బోధన్,నవంబరు21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 16వ వార్డులో పెద్ద పోచమ్మ ఊరేగింపును శుక్రవారం ప్రారంభించారు. 16వ వార్డులో పునర్ నిర్మాణం చేసిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించినట్లు మహలక్ష్మి ట్రస్ట్ పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణం నుంచి మహలక్ష్మి ఆలయం నుంచి పెద్ద పోచమ్మ అమ్మవారి ఆలయం వరకు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో అమ్మవారి విగ్రహానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మహలక్ష్మి ట్రస్ట్, పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు బీర్కూర్ బుజ్జి, గుండెటి శంకర్‌లతో పట్టణ ప్రముఖులు తదితరులున్నారు.

నమ్మించి.. బంగారు నగలు కాజేసి

నిజామాబాద్ సిటీ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మాటలతో దగ్గర చేసుకుని, వాళ్లను నమ్మించి నగలు కాజేసింది ఓ మహిళ. ఈ ఘటన నగరంలోని ఒకటవ టౌన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌ఓ రఘుపతి కథనం ప్రకారం.. నగరంలోని కుమార్‌గల్లికి చెందిన గంగాకిషన్ తన ఇంటి కింద ఓ బ్యూటీ పార్లర్ నిర్వాహణకు ఇంటిని అద్దెకు ఇచ్చాడు. బ్యూటీపార్లర్‌లో పనిచేస్తున్న గాయత్రి పైఅంతస్తులోని యజమానులతో స్నేహం కుదుర్చుకుంది.నమ్మకంతో ఇంట్లోకి రానిచ్చిన ఆ ఇంటి వాళ్లకు చెందిన సుమారు 18 తులాల బంగారు, కిలో పావు వెండి, కొంత నగదును ఈ నెల 13న కాజేసినట్లు యజమాని శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు.

హైకోర్టు తీర్పుతో సొసైటీ చైర్మన్ల బాధ్యతల స్వీకరణ

మెండోర, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): హైకోర్టు తీర్పుతో సావెల్ సొసైటీ చైర్మన్ మచ్చర్ల రాజారెడ్డి, పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మచ్చర్ల రాజారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు తిరిగి సేవ చేసే అవకాశం కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, సెక్రెటరీ సురేందర్ పాల్గొన్నారు.

ఏర్గట్ల: మండలంలోని తాళ్లరాంపూర్, ఏర్గట్ల ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల్లో శుక్రవారం కోర్టు ఉత్తర్వుతో జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు చైర్మన్‌లు పాలకవర్గం సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. తాళ్లరాంపూర్‌లో పెద్ద కాపుల శ్రీనివాస్ రెడ్డి, ఏర్గట్లలో బర్మ చిన్న నర్సయ్య చైర్మన్‌లుగా బాధ్యతలు స్వీకరించగా వారితో పాటు పాలకవర్గం డైరెక్టర్‌లు బాధ్యతలు చేపట్టారు.



తాళ్లరాంపూర్‌లో బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులు



బాధ్యతలు తీసుకుంటున్న అశోక్‌రెడి

మోర్తాడ్ పీఏసీఎస్ చైర్మన్‌గా అశోక్‌రెడ్డి

మోర్తాడ్: మండల కేంద్రంలోని పీఏసీఎస్ చైర్మన్‌గా బద్దం అశోక్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఆయన మళ్లీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో కార్యదర్శి కాశీరాం పాల్గొన్నారు.

చిచ్చరపిడుగులు

- క్రీడల్లో సత్తా చాటుతున్న విద్యార్థులు
- జిల్లాస్థాయిలో ప్రతిభ
- రాష్ట్రస్థాయికి ఎంపిక

బాలలు.. దేశానికి విలువైన సంపద. వారు మంచి పౌరులుగానే ఎదగడమే కాదు.. క్రీడాకారులుగా మంచి పేరు తీసుకొస్తారు. గ్రామస్థాయిలో సర్కారు బడుల్లో చదివే చిన్నారులు క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతూ తమదైన ముద్రను వేసుకుంటున్నారు. అలాంటి వారిని చూస్తే మట్టి మాణిక్యాలు వెలుగులోకి వస్తున్నారంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా జట్లు

ఆర్మూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మినీ స్టేడియంలో ఎస్‌జీఎఫ్ అండర్ 17 రాష్ట్రస్థాయి పోటీలకు హాకీ బాలబాలికల జిల్లా జట్లను శుక్రవారం ఎంపిక చేశారు. అందులో నుంచి ప్రతిభ చూపిన 18మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి రమణ తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు స్వప్న, నాగేష్, చిన్నయ్య, స్వామి, రాజేశ్వర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆర్మూర్: మండలంలోని పిప్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మేఘన, నవదీప్ రాష్ట్రస్థాయి అండర్ 17 ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం నవీన్‌కుమార్, పీఈటీ గంగారెడ్డి తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 23వ తేదీ నుంచి భువనగిరి జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారన్నారు.

మామిడిపల్లి విద్యార్థుల ఎంపిక..

ఆర్మూర్ మునిసిపల్ పరిధిలోని మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మనోజ్ఞ, పల్లవి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రవీందర్, పీఈటీ రాజేశ్వర్ తెలిపారు. ఇటీవల జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యార న్నారు.

క్రికెట్ పోటీలకు వాసు..



వాసును అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఆర్మూర్‌లోని మోడల్ స్కూల్ విద్యార్థి వాసు ఎస్‌జీఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థా యి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పీవీఆర్ శ్యాం, పీడీ గంగదాస్ తెలిపారు. సారంగపూర్ హై స్కూల్‌లో నిర్వహించిన ఎంపిక పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వాసు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ నెల 23 నుంచి సైనిక్‌పురిలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

ఖోఖోలో వాగ్దేవి ప్రతిభ..



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన వాగ్దేవిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వేల్పూర్ : పచ్చలనడ్కుడ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.వాగ్దేవి రాష్ట్రస్థాయి ఖోఖో పపోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రమేష్, పీడీ గంగాధర్ తెలిపారు. ఇటీవల కామారెడ్డిలో ఉమ్మడి జిల్లా అండర్17 విభాగంలో నిర్వహించిన ఖోఖో పోటీలలో వాగ్దేవి ప్రతిభ కనబర్చి నిజామాబాద్ జట్టు తరఫున రాష్ట్రస్థాయిలో జరిగే టోర్నీకి ఎంపికైందన్నారు. ఈ నెల 23 నుంచి భువనగిరి జిల్లాలో జరిగే పోటీల్లో వాగ్దేవి ఆడునుందన్నారు. వాగ్దేవిని హెచ్‌ఎం రమేష్, పీడీ గంగాధర్, ఉపాధ్యాయులు అభినందించారు.

సంక్షిప్త సమాచారం

షెడ్లకు భూమిపూజ

మోర్తాడ్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుంకెట్‌లో శుక్రవారం పశువుల షెడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముత్యాల సునీల్‌కుమార్, ఏపీవో శకుంతల భూమిపూజ చేశారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాములు, ఏఎంసీ డైరెక్టర్ మహిపాల్, నాయకులు అశోక్, ఆనంద్, రఘుపతిరెడ్డి, నర్సింహరెడ్డి, గంగాధర్, సాయి రెడ్డి, రాజేష్, మల్లేష్, రమేష్, వెంకట్, టెక్నికల్ అసిస్టెంట్‌లు స్రవంతి పాల్గొన్నారు.

పన్నులు చెల్లించాలి

బోధన్,నవంబరు21(ఆంధ్రజ్యోతి): పన్నులు చెల్లించి ప్రతి ఒక్కరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని మునిసిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలో పన్నుల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పట్టణంలోని వ్యాపారులు, ఇంటి యాజమానులు సకాలంలో మునిసిపాలిటీ పన్నులు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జక్రాన్‌పల్లి , నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొలిగోట్‌లో శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు ఐదుగురు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగా ధర్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు గంగా ధర్, సంతోష్, పాల్గొన్నారు.

డీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

భీమ్‌గల్ , నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): డీటీఎఫ్ మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో జిల్లాధ్యక్షుడు బాలయ్య అధ్యక్షతన మండల అధ్యక్షుడిగా జాన్‌విల్సన్, ప్రధాన కార్యదర్శిగా గట్టు ఈశ్వర్, ఉపాధ్యక్షురాలిగా సంగీత, కార్యదర్శిగా రమేష్, కోశాధికారి శ్రావణ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని నూతనంగా ఎన్నికైన వారు తెలిపారు.

రూ.50లక్షల పరిహారం అందించాలి

నవీపేట,నవంబరు21(ఆంధ్రజ్యోతి): ఇటీవల రంగారెడ్డి జిల్లా ఫారుక్ నగర్ మండలం ఏంపల్లిలో హత్యకు గురైన దళితుడు చంద్రశేఖర్ కుటుంబానికి 50లక్షల రూపాయల పరిహారం అందించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన నవీపేటలో సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. రాష్ట్రంలో కుల దురాహంకార హత్యలు పెరిగిపోయాయని, నిందితులను శిక్షించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కన్వీనర్ గౌతం, గంగాధర్, లింబాద్రి, సాయిలు, భుజందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




నగదు అందజేస్తున్న గ్రామస్థులు

ఆర్థిక సాయం అందజేత

ఆర్మూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం చేపూర్‌కు చెందిన చిందు కళాకారుడి కుటుంబానికి శుక్రవారం గ్రామస్థులు రూ.51వేల ఆర్థికసాయం అందజేశారు. చిందు కళాకారుడు చిందుల ఈశ్వర్ కుమారుడు రాజు ఇటీవల అకాల మరణం చెందారు. వారిది పేద కుటుంబం కావడంతో ఆదుకునేందుకు గ్రామానికి చెందిన ఉద్యోగులు, యువకులు, ఎన్ఆర్ఐలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో శాంతికుమార్, రాజేశ్వర్, రంజిత్, కార్తీక్, రవికిరణ్, సుధీర్, హరీష్, అఖిల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని అభంగపట్నంలో సతీష్‌కు చెందిన బార్బర్ షాప్ షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. సతీష్ కుమార్తె యోగిత జడ్పీహెచ్ఎస్‌లో చదువుతుంది. విద్యార్థిని తండ్రి ఉపాధి కోల్పోయాడని తెలుసుకొని ఉపాధ్యాయులు రూ.4వేలను సతీష్‌కు అందజేశారు. హెచ్ఎం మల్లేష్, ఉపాధ్యాయులు కోటేశ్వర్‌రావు, రాజేంద్ర ప్రసాద్, రవీందర్ రెడ్డి, అనిల్, సంజీవ్, గోపికళ, వాసంతి ఉన్నారు.

డిగ్రీ పరీక్షల్లో నలుగురి డిబార్



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

సుభాష్‌నగర్, నవంబరు 21, (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ పరీక్షల్లో నలుగురు డిబార్ అయినట్లు అడిట్ సెల్ డైరెక్టర్ గంటా చంద్రశేఖర్ తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలో ఉదయం జరిగిన పరీక్షల్లో 1270 మంది విద్యార్థులు ఉండగా 1168 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. 101 మంది గైర్హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో 4861 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 4693 మంది విద్యార్థులు హాజరై 165 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో కాపీయింగ్‌కు పాల్పడిన నలుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు తెలిపారు. సీఎస్ఐ కళాశాలలో ఇద్దరు, గిరిరాజ్ గవర్నమెంట్ కళాశాలలో ఒకరు, మంజీర డిగ్రీ కళాశాలలో ఒకరిని డిబార్ చేసినట్లు తెలిపారు. తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ ఇంటిగ్రేటెడ్ పరీక్షల పునఃర్మూల్యాంకనం కోసం దరఖాస్తు పత్రాలను ఈనెల 29న సమర్పించాలని కంట్రోలర్ ఆచార్య కే.సంపత్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీయూ పరిధిలోని 20-25 బ్యాచ్ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సు ఏపీఈ, పీసీహెచ్, ఎంబీఏ కోర్సుల 2వ, 4వ సెమిస్టర్, రెగ్యులర్ థియరీ పరీక్షల ఫలితాల మూల్యాంకణం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పునఃర్మూల్యాంకనం ఫీజు 500ల రూపాయలతో పాటు 25 రూపాయలు చెల్లించి దరఖాస్తు పత్రాలు పొందాలని పరీక్షల నియంత్రణ అధికారి తెలిపారు. పూర్తి వివరాలు టీయూ వెబ్‌సైట్‌లో పొందుపర్చామన్నారు.

సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు

కామారెడ్డి రూరల్, నవంబరు21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడ్లూర్‌గ్రామ శివారులో గల ఇల్చిపూర్‌లో గల సరస్వతీ దేవి ఆలయంలో మార్గశిర మాసం పురస్కరించుకొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పూజరులు దత్తాద్రి పంతులు తెలిపారు. శుక్రవారం అమ్మవారికి పర్వదినం కావడంతో ఉదయం నుంచే ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో చేరుకున్నారు. ఈ సందర్భంగా అమ్మ వారికి కుంకుమార్చనలు, హారతి, చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం వంటి పూజా కార్యక్రమాలను అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు

బాన్సువాడటౌన్ , నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఈనెల 26న నిర్వహించబోయే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణమహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు అర్షపల్లి సాయిరెడ్డి భక్తులను కోరారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు చీకోటి ప్రవీణ్‌లు విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో గురుస్వాములు ర్యాల విఠల్‌రెడ్డి, తాటి ప్రశాంత్, సిద్ది మహేశ్, శ్రీధర్ , శంకర్‌గౌడ్, సంజీవ్‌కుమార్, సుధాకర్, కిరణ్, ప్రణయ్, మధు, భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



మిత్రుడి కుటుంబానికి ఆర్థికసహాయం అందజేస్తున్న దృశ్యం

బాన్సువాడటౌన్ , నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : తమతోటి మిత్రుడు మరణించడంతో కుటుంబసభ్యులకు బాసటగా నిలిచారు పూర్వవిద్యార్థులు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ కొనబాన్సువాడ పాఠశాలకు చెందిన 2003-04 పదోతరగతి విద్యార్థుల్లో ఒకరైన డోంగ్లీ మండలం టాక్లి గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ గతవారం అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా శుక్రవారం పూర్వవిద్యార్థులు మిత్రుని కుటుంబసభ్యులను పరామర్శించి రూ.30 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో ఫహీంఅజ్మత్, రాజు, నరేశ్‌గౌడ్, ఎన్.రాజు తదితరలున్నారు.

పంటసాగుకు కొత్త పద్ధతి



స్ప్రింక్లర్ నీరుతో పంటలు సాగు చేస్తున్న రైతులు

జుక్కల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బస్వాపూర్ గ్రామం వద్ద మొక్కజొన్నపంటకు రైతులు స్ప్రింక్లర్ వాటర్‌తో పంటలు సాగుచేస్తున్నారు. చలికాలంలో పంట పుష్కలంగా ఎదగడానికి రైతులు పంటలకు నీరు పొదుపుగా వాడి స్ప్రింక్లర్ వాటర్‌తో సాగుచేస్తున్నారు. ఎకరం పంట నీరు పెట్టడానికి స్ప్రింక్లర్ ద్వారా ఒక్కరోజులో భూమి తడుస్తుంది. స్ప్రింక్లర్ లేకుండా లూజ్‌పైప్ ద్వారా భూమి తడపడానికి మూడు రోజులు సమయం తీసుకుంటుందని రైతులు పేర్కొన్నారు. స్ప్రింక్లర్ వాటర్‌తో నీరు వర్షం కురిసిన మాదిరిగా పంటకు అవసరమున్నంత నీళ్లు పెట్టుకోవచ్చని రైతులు అన్నారు. విద్యుత్తు కోతలు పంటలు సాగుచేయడానికి స్ప్రింక్లర్ వాటర్ మంచి పద్ధతి అని రైతులు పేర్కొన్నారు.

పంట నూర్పిడికి కూలీల కొరత



కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటలు

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వర్షాలు లేక బోరుబావుల్లో నీటి సౌకర్యం ఉన్నరైతులు మాత్రమే పంటలు వేశారు. ఆగస్టు చివరివారం నుంచి భారీ వర్షాలకు కుంటు, చెరువులు నిండడంతో వాటి గట్టున ఉన్నరైతులు ఆలస్యం పంటలు వేశారు. ప్రస్తుతం పంట చేతికొచ్చే దశలో యంత్రాలు, కూలీల కొరతతో పంట నూర్పిడి కష్టమైంది. కోతలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

- ఆలస్యంగా చేతికొచ్చిన పంట
- పెద్దకొడప్‌గల్‌లో కోతలకు ఇబ్బందులు
- రైతన్నకు భారం

పెద్దకొడప్‌గల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌సీజన్‌లో నియోజకవర్గంలోని ఆయా మండలాల పరిధిలో రైతన్నలు వరిపంటను సాగు చేశారు. ప్రారంభంలో సరిగ్గా వర్షాలు కురియకపోవడంతో రైతన్నలు కేవలం వ్యవసాయ బోరుబావుల దగ్గర మాత్రమే వరి పంటను సాగు చేశారు. ఇక ఆగష్టు చివరి వారం నుంచి భారీవర్షాలు కురియడంతో చెరువులు, కుంటలు, వాగులలో భారీగా నీరు చేరింది. దీంతో రైతన్నలు ఆశతో చెరువులు, కుంటలు, వాగులను ఆధారంగా చేసుకుని వరిపంటను సాగుచేశారు. వ్యవసాయ బోరుబావుల దగ్గర సాగు చేసిన వరి పంట గతంలోనే చేతికి రాగా, ప్రస్తుతం ఆలస్యంగా సాగుచేసిన వరిపంట చేతికి వచ్చింది. దీంతో పంట నూర్పిడి చేయడానికి గాను రైతన్నలకు కూలీల కొరత ఏర్పడింది. ఇప్పటికే వ్యవసాయ కూలీలు ఆయా పనులలో నిమగ్నం కావడంతో పంట నూర్పిడిలకు కొరత ఏర్పడింది. దీంతో వరిపంట సాగు చేసిన రైతన్నలకు పంట కోతలు కోయడం తలకు మించిన భారంగా మారిందని పలువురు వాపోతున్నారు. గతంలో సీజన్ ముందుగా ప్రారంభం కావడంతో తొందరగా పంట చేతికి వచ్చేదని, ప్రస్తుతం పంటను ఆలస్యంగా సాగుచేయడంతో కోతలు ఆలస్యంగా వస్తున్నాయని రైతన్నలు తెలిపారు.

అమాంతం ధర పెంచేసిన యజమానులు...

నియోజకవర్గంలో వరిపంటను కోతలు కోసేందుకు రైతన్నలు చేతి కటింగ్‌తో పాటు హార్వేస్టర్‌లను వినియోగిస్తుంటారు. ఈ ప్రాంతంలో వరిపంటను కోతలు చేసేందుకు గాను ప్రతి సీజన్‌లో కర్నాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి హార్వేస్టర్లు వచ్చేవి. ఆనవాయితీ ప్రకారం ఈ సీజన్‌కు కూడా అక్కడి నుంచి కోత మిషన్లు వచ్చాయి. అయితే మన ప్రాంతంలో వరి పంట చేతికి ఆలస్యంగా రావడంతో పాటు, భారీగా వర్షాలు కురిశాయి. దీంతో కర్నాటక, ఆంధ్ర ప్రాంతాలకు చెందిన హార్వేస్టర్లు అక్కడ కూడా ఇదే సమయంలో పంట చేతికి రావడంతో హార్వేస్టర్లు తిరిగి తమ ప్రాంతాలకు వెళ్లిపోయాయి. దీంతో అంతో ఇంతో ఉన్న హార్వేస్టరు యజమానులు తమ రేటును పెంచేశారు. చైన్‌మిషన్ ఎకరా వరి పంటను కోత కోసేందుకు ప్రారంభంలో గంటకు 2600 రూపాయలు తీసుకోగా, ప్రస్తుతం గంటకు 32 వందల చొప్పున వసూలు చేస్తున్నారు.

నాసిరకంపై చర్యలు తీసుకోండి



ర్యాలీగా వస్తున్న విద్యార్థులు

- యూనివర్సిటీలో విద్యార్థుల ర్యాలీ, నిరసన
- చర్యలు తీసుకోవాలని డిమాండ్

సుభాష్‌నగర్, నవంబరు 21, (ఆంధ్రజ్యోతి) : యూనివర్సిటీ వసతిగృహంలో నాసిరకం వస్తువులు సరఫరా చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. వందలాది మంది విద్యార్థులు శుక్రవారం వసతి గృహం నుంచి అడ్మిన్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం ఓల్డ్ బాయ్స్ మెస్‌లో నాసిరకమైన వస్తువులు దొరికాయని, ఇప్పటివరకు విచారణ రిపోర్ట్ బయటపెట్టకుండ బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. సరుకులు సరఫరా చేసేవారిపై కేసు నమోదు చేయాలని, విద్యార్థులపై బారం వేసిన 2 నెలల మెస్ బిల్లులు పూర్తిగా రద్దుచేయాలన్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా చేస్తున్న విద్యార్థుల వద్దకు పరీక్షల విభాగ అధినేత సంపత్ చేరుకుని రిజిస్ట్రార్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. త్వరలో బాధ్యులపై చర్యలు తీసుకుంటామని రిజిస్ట్రార్ హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

● డీఏవో మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న డీఏవో

బాన్సువాడరూరల్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని తాడ్కోలు రైతువేదికలో శుక్రవారంయాసంగి సీజన్ నేపథ్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో సొసైటీ కార్యదర్శులు, ఫర్టిలైజర్ దుకాణదారులకు, ఏఈవోలకు యాసంగి పంటల ప్రణాళికపై మార్గదర్శకాలు అందజేశారు. సహకార సంఘాల కార్యదర్శులు ఎరువులు, పురుగు మందుల దుకాణాల యజమానులు బాధ్యతగా వ్యవహరించాలని, రైతులకు తప్పనిసరిగా ఎరువులు, విత్తనాలకు సంబంధించి రశీదు ఇవ్వాలన్నారు. యూరియా సరఫరా విషయంలో అలసత్వం వహించరాదని, మండలానికి చెందిన రైతులకు సరిపడా అందించాలన్నారు. నకిలీ పురుగుమందుల వాడకం పట్ల హెచ్చరికలు జారీ చేస్తూ నాణ్యమైన రసాయనాల వినియోగం మాత్రమే కొసాగించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏడీఏ అరుణ, ఏవోలు ఫయాజుల్లా, భవానీ, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కార్యదర్శులు, ఫర్టిలైజర్ దుకాణదారులు, ఏఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో ఉజ్వల భవిష్యత్తు

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్

సదాశివనగర్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఉపకార వేతనంతో పాటుగా ఉజ్వల భవిషత్తు ప్రభుత్వ కళాశాలలో అందుతుందని సదాశివనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సింగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వివిధ పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వివిధ సౌకర్యాలను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఇంటర్ మొదటి సంవత్సరం ప్రభుత్వ కళాశాలలో చేరాలన్నారు. కళాశాలలో ఉచిత అడ్మిషన్, ఉచిత పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన విద్యాబోధన, అనుభవజ్ఞులైనా అధ్యాపకులు, విశాలమైన సొంత భవనాలు, నీట్, ఐఐటీ మెయిన్స్ తదితర కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మంచి ఉత్తీర్ణత, వెనుక బడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి, సాయంత్రం స్టడీ అవర్, శనివారం క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ సింగం శ్రీనివాస్

వరిధాన్యం పరిశీలన

దోమకొండ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి):మండలంలోని గొట్టిముక్కుల గ్రామంలో శుక్రవారం ఏఈవో నవీన్‌కుమార్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్‌లోని క్యాలిబార్ మిషన్‌తో ధాన్యం గింజ సైజు దొడ్డు, సన్న రకాలను ఏఈవో పరిశీలించారు. సన్నరకం ధాన్యాన్ని వేరుగా కాంటా చేయాలని సెంటర్ ఇన్‌చార్జ్ రాజుకు ఏఈవో నవీన్‌కుమార్ సూచించారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలి

భిక్కనూరు, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలని భిక్కనూరు మండల విద్యాధికారి రాజ్‌గంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దమల్లారెడ్డి ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం ప్రసూన దేవి ఆధ్వర్యంలో కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఎంఈవో హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సరైనా విద్యాబోధన చేయాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ ఈశ్వర్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

● సీడీపీవో కళావతి



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో

మద్నూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో టీచర్లు, వర్కర్లు సమయపాలన పాటించాలని, చిన్నారులకు అందుబాటులో ఉండాలని మద్నూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిని కళావతి సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తుందని, వాటిని సకాలంలో అందజేయాలని తెలిపారు. ప్రతినెల 1వ తేదీన అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల బరువు ఎత్తు పరీక్షించాలని, అతి తక్కువ బరువు ఉన్నట్లు గుర్తించిన పిల్లలను సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించాలని సూచించారు. 15 రోజులకోసారి పిల్లలకు నెలకొకసారి ఎత్తు బరువు చూడాలని అన్నారు. గర్భిణులు, బాలింతలకు పాలు, గుడ్లు, సకాలంలో అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా మండలాల సూపర్వైజర్లు అయాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం ఎప్పుడో ?

- భవనం పూర్తయి మూడునెలలైనా ప్రారంభించని అధికారులు
- నసురుల్లాబాద్‌లో ప్రజలకు ఇబ్బందులు



ప్రారంభానికి నోచుకోని నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

నసురుల్లాబాద్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): నసుల్లాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం ఎప్పుడు జరుగుతుందోనని మండల ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. భవనాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేశారు. భవనం పూర్తయి సుమారు మూడునెలల కాలం గడుస్తున్నా సేవలకు మాత్రం నోచుకోవడం లేదు. అప్పుడప్పుడు అధికారులు వచ్చి భవనాన్ని చూసి వెళ్తున్నారు. కానీ సిబ్బందిని కేటాయించి ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించేలా చర్యలు తీసుకోవడం లేదు. ప్రజలకు వైద్య సేవలను అందించడం కోసం నాయకుల ఒత్తిడితో సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేశాడు. అయితే గోడలకు స్లాబుకు సరిగ్గా క్యూరింగ్ జరగకపోవడంతో అవి ఇప్పటికే బీటలు వారుతున్నాయని స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించాలని సదుద్దేశంతో పనులు చేపట్టినా కూడా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆరోగ్య కేంద్రం మాత్రం ప్రారంభం అవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనాన్ని ప్రారంభించి, మండల ప్రజలకు వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

బీర్కూర్‌లో ఘనంగా అయ్యప్ప పడిపూజ



బీర్కూర్‌లో అయ్యప్ప పడిపూజ చేస్తున్న దృశ్యం

బీర్కూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మియ్యాపురం సూర్యప్రకాష్ ఇంటి వద్ద అంగరంగ వైభవంగా పడిపూజ మహోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.

మత్తుపదార్థాలకు బానిస కావద్దు

- కళాబృందం ప్రదర్శన

పిట్లం, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): యువత చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీస్ కళాబృందం పాఠశాలలో విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కామారెడ్డి పోలీస్ కళాబృందం చెడు అలవాట్లపై చక్కని పాటల రూపంలో విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్పీ రాజేష్ చంద్ర గారి ఆదేశాల మేరకు పోలీసుకళాబృందంతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కళాబృందం సభ్యులు మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంక్‌అండ్‌డ్రైవ్ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, నేరాలు, సెల్‌ఫోన్ ప్రభావం ఆయా అంశాలపై వివరించారు. కార్యక్రమంలో పోలీసు కళాబృందం ఇన్‌చార్జి హెడ్‌కానిస్టేబుల్ రామంచ తిరుపతి, కేశవరావు, పీసీఎస్, ప్రభాకర్, సాయిలు, పిట్లం ఏఎస్ఐ రహప్ప, హెడ్‌కానిస్టేబుల్ సాయగౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పోలీసు కళాబృందం


మాట్లాడుతున్న అదనపు డీసీపీ ఏఆర్ రామచంద్రారావు

హోంగార్డుల భద్రతకు ఆరోగ్యబీమా

సుభాష్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం విషయంలో చిన్న సమస్యలు పెద్ద భారం కాకుండా బీమా తీసుకోవడం ద్వారా కుటుంబాల భవిష్యత్తు పదిలం అవుతుందని అదనపు డీసీపీ ఏఆర్ రామచంద్రరావు అన్నారు. జిల్లాకేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో హోంగార్డుల ఆరోగ్యం, ఆర్థిక భద్రత కోసం ఆరోగ్య బీమా అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పోలీసు వ్యవస్థలో అత్యంత ముఖ్య భూమిక పోషించే హోంగార్డులు ఆరోగ్యంగా, ఆర్థికంగా భద్రతగా ఉండడం మొదటి బాధ్యత అని అదనపు డీసీపీ ఏఆర్ రామచంద్రరావు పేర్కొన్నారు. సేవలో నిమగ్నమయ్యే సమయంలో ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చిన ఆరోగ్యబీమా రక్షణ కవచంగా నిలుస్తుందన్నారు. ఆరోగ్య బీమా తీసుకుని భద్రత పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రావణ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సతీష్, శేఖర్ బాబు, శ్రీనివాస్, తిరుపతి, వెంకటేష్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలకు 90 రోజుల ప్రణాళిక

- ప్రిన్సిపాళ్ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి

నిజామాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ప్రతి అధ్యాపకుడు 90 రోజుల ప్రణాళికను సిద్ధంచేసి అమలు చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి అధ్యాపకుడు తమ గ్రూపులోని ఇతర అధ్యాపకులతో సమన్వయం చేసుకుంటూ 90 రోజుల యాక్షన్‌ప్లాన్ తయారుచేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. నవంబర్, డిసెంబర్ నెలలో సిలబస్ పూర్తిచేయడంతో పాటు ప్రయోగ పరీక్షల తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి కళాశాలకు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఇంటర్మీడియట్ వ్యవస్థలో పని చేస్తున్న ఉద్యో గులు హెచ్‌ఆర్‌ఎంసెస్ ద్వారానే సెలవులను వినియోగించడం ఇతర కార్యాలయ కార్యకలాపాలను నిర్వహించాలని సూచించారు. టీచింగ్ డైరీలను కూడా ఆన్‌లైన్ ద్వారా నమోదుచేయాలన్నారు. ఇంతవరకు యూ డైస్, అపార్, పెన్‌నెంబర్లను పూర్తిచేయని కళాశాల ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక శ్రద్ధ వహించి బోధనేతర సిబ్బందితో పూర్తిచేయాలన్నారు.

పిల్లలకు అక్షరాభ్యాసం.. టీచర్లకు టెట్ అభ్యాసం

(5వ పేజీ తరువాయి)

ఉపాధ్యాయులకు సంబంధించి స్పష్టతలేదు. వారు ఎంతమంది టెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారో స్పష్టంగా తెలియని పరిస్థితి ఉంది. అయితే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఓ వైపు విద్యార్థులకు పాఠాలు చెబుతునే మరో వైపు టెట్‌కు సిద్ధమవుతున్నారు. ఒకవేల టెట్ రాయకుంటే ఉన్న ఉద్యోగం ఉడుతుందని, కనీసం పదోన్నతి కూడా లభించదని ఉపాధ్యాయుల్లో టెన్షన్ నెలకొంటుంది. ఈ నెల 29 వరకు టెట్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.

రెండేళ్లలో టెట్ అర్హత సాధించాలి

విద్యాహక్కు చట్టం ప్రకారం 2010 నుంచి టెట్(టీచర్ ఎలిజిబులిటి టెస్ట్) అమలులోకి వచ్చింది.ఎస్‌జీటీలు అయితే టెట్ పేపర్-1, స్కూల్ అసిస్టెంట్‌లు అయితే పేపర్-2 రాయాలి. 2010 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులందరూ టెట్ అర్హత పరిక్ష రాయాల్సి ఉంటుంది. 2030 సెప్టెంబరు 30లోపు ఉద్యోగవిరమణ చేసేవారు రాయనవసరం లేదు. అయితే ఐదేళ్లలో ప్రమోషన్ పొందాలంటే టెట్ తప్పనిసరి. ఐదేళ్లకుపైగా సర్వీస్ ఉన్నవారు తప్పనిసరిగా రెండేళ్లలో టెట్ అర్హత సాధించాలి.

ఆందోళనలో ఉపాధ్యాయులు

జిల్లాలో మొత్తం 5200లకు పైగా జీహెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్‌లు, ఎస్‌జీటీ ఉపాధ్యాయులు ఉన్నారు. ఇందులో టెట్ రాయకుండా వృత్తిలో కొనసాగుతున్న వారే సగానికి పైగా ఉన్నారు. టెట్ అర్హత తప్పనిసరి కావడం, రాయని పక్షంలో స్వచ్ఛంద పదవి విరమణ, నిర్బంధ తొలగింపు టీచర్లను కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. ఎస్‌జీటీలు వృత్తి ఇంక్రిమెంట్ రావాలన్నా, స్కూల్ అసిస్టెంట్‌లు ప్రమోషన్‌లు పొందాలన్నా డిపార్ట్‌మెంట్ పరీక్ష ఈవోటీ(ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టెస్ట్) రాస్తారు. ఇప్పటికే 20 ఏళ్లకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న చాలామంది టెట్ అర్హత లేదు. దీంతో భవిష్యత్‌లో పదోన్నతులు, బదిలీలు, వేతన ఇన్‌క్రిమెంట్ ప్రభావితమవుతాయన్న భయం వారిని పట్టుకుంది. నియామక సమయంలో టెట్ విదానం లేకపోయిన, ఇప్పుడు మధ్యలో మార్గదర్శకాలు మార్చడం అన్యాయమని వారు వాపోతున్నారు. విద్యాశాఖ మాత్రం కేంద్రమార్గదర్శకాలను అనుసరించి టెట్ ప్రమాణాలను అమలుచేయక తప్పదని పేర్కొంటుంది.

ఇన్ సర్వీస్ టీచర్లకు మినయింపు ఇవ్వాలి..

తప్పని సరిగా టెట్ క్వాలిపై కావాలనే నిబంధన నుంచి ఇన్‌సర్వీస్ టీచర్లకు మినయింపు ఇవ్వాలి. ప్రస్తుతం బోధిస్తున్న సబ్జెట్‌లకు సంబంధం లేకుండా టెట్ ప్రశ్నపత్రాలు ఉంటున్నాయి. కేంద్రం విద్యా హక్కు చట్టం సవరించి 2010 కంటే ముందు వచ్చిన డీఎస్సీ నోటిఫిషన్ ద్వారా పరీక్షలు రాసి నియమాకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచిమినహాయింపు ఇవ్వాలి.

- కిషన్, పీఆర్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి

20 ఏళ్ల సర్వీసు వారికి టెట్ సరికాదు..

20 ఏళ్లకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న టీచర్లకు టెట్ పరీక్ష తప్పనిసరి చేయడం సరికాదు. ఒకవేళ తప్పదు అని నిర్ణయం తీసుకుంటే సంబంధిత బోధించే సబ్జెక్టులో పరీక్ష పెట్టాలే తప్ప.. అన్ని సబ్జెక్టులలో పరీక్ష రాయాలనడం సరికాదు. ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్న ఉపాధ్యాయులను టెట్ పేరుతో ఆందోళనకు గురిచేయడం సరికాదు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.

- సురేష్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు


తిలకిస్తున్న డీవీఎం ఆర్టీసీ ఉద్యోగులు

ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

- నిజామాబాద్ డీవీఎం మధుసూదన్

సుభాష్‌నగర్, నవంబరు 21, (ఆంధ్రజ్యోతి): డ్రైవర్లు ప్రమాదాల నివారణ కోసం కృషి చేయాలని నిజామాబాద్ డీవీఎం మధుసూదన్ సూచించారు. జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం డ్రైవర్ల భద్రత, ప్రమాదాల నివారణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ప్రయాణికుడు ప్రాణభద్రత డ్రైవర్ చేతిలోనే ఉంటుందని డీవీఎం పేర్కొన్నారు. వేగం, నియంత్రణ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం, అలసట లేకుండా డ్రైవింగ్ చేయడం, వాహనాన్ని సమయానికి తనిఖీ చేయడం వంటి పనులు ప్రమాదాలను గణనీయంగా తగ్గిస్తాయన్నారు. కేఎంపీఎల్ పెంపునకు సాఫ్ట్ డ్రైవింగ్, బ్రేక్ వాడకంపై నియంత్రణ, ఆర్థికమైన డ్రైవింగ్ పద్ధతలు పాటించాలని సూచించారు. డ్రైవర్లకు ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ అందజేశారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

నిజామాబాబాద్ రూరల్, నవంబరు 21, (ఆంధ్రజ్యోతి): యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలు అలవాటు చేసుకోకుండా క్రమశిక్షణతో జీవించాలని రూరల్ సీఐ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం నగరంలోని 1వ డివిజన్ పరిధిలోని ఖానాపూర్‌లో స్థానికులకు కలిసి అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ ఫోన్‌లకు తెలియని నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దన్నారు. తెలియని లింక్‌లు ఓపెన్ చేయవద్దని సూచించారు. బెట్టింగ్ యాప్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. వీటితో ఆర్థికంగా చాలా నష్టపోయే అవకాశం ఉందన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి ప్రవర్తనను గమనించాలన్నారు. బెల్టుషాపులు ఎవరూ నిర్వహించవద్దని, ఇండ్లలో, దుకాణాల్లో అక్రమ మద్యం నిల్వ ఉంచినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సీఐ శ్రీనివాస్‌ను గ్రామస్థులు సత్కరించారు. సమావేశంలో నాయకులు కొర్వ గంగాధర్, కొర్వ రాజేంద్రప్రసాద్, సాయన్న, లింగారెడ్డి, మోహన్, తదితరులున్నారు.


సీఐ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న ఖానాపూర్ గ్రామస్థులు

కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

(5వ పేజీ తరువాయి)

చేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ మంజూరీలపై ఆరా తీశారు. ఆధార్ అవసరం అయిన విద్యార్థులకు జనన ధ్రువీకరణ పత్రాలను సత్వరమే మంజూరు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం సేకరణ తీరును పరిశీలించారు. రైతు వేదికను సందర్శించిన సందర్భంగా కలెక్టర్ స్థానిక రైతులతో భేటీ అయ్యారు. ధాన్యం అమ్మకాల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని ఆరా తీశారు. వరితో పోలిస్తే అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్‌పామ్ పంట సాగుపై దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోం దని గుర్తు చేశారు. యాసంగి సీజన్‌కు సంబంధించి కూడా రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుండే ప్రణాలికా బద్ధంగా కృషి చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ నరేష్ కుమార్, ఏవో మధుసూదన్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

(5వ పేజీ తరువాయి)

అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్ఠమైన చర్యలు చేపట్టాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసులకు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి ప్రతి కేసుల్లో క్వాలిటీ ఇన్వేస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసు నమోదు నుండి చార్జ్‌షీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుశంగా పరిశోదన చేసి ఫైనాల్ చేయాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. గ్రామ పోలీస్ అధికారులు ప్రతి రోజు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ సీఐ వెంకటనారాయణ, రుద్రూర్ సీఐ శ్రీకృష్ణ, ఎస్‌ఐలు మచ్చేందర్ రెడ్డి, చంద్రమోహన్, సునీల్, సాయన్న, రామరాజు, సీసీఆర్‌బీ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారులు దళారులకు చేపలు విక్రయించొద్దు

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం


చేప పిల్లలను విడుదల చేస్తున్న దృశ్యం

బోధన్,నవంబరు21(ఆంధ్రజ్యోతి): మత్స్యకారులు దళారులకు చేపలు అమ్మవద్దని స్వయంగా గ్రామాలు, పట్టణాలలో తిరిగి అమ్ముకుని ఆర్థికంగా రాణించాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాల్‌రాజ్ అన్నారు. శుక్రవారం వర్ని మండలం జలాల్‌పూర్‌లోని పెద్ద చెరువులో రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో మన రాష్ట్రంలో మాత్రమే మత్స్యకారులకు వందశాతం సబ్సిడీతో చేప విత్తనాన్ని సరఫరా చేస్తుందన్నారు. గతంలో మత్స్యకారులకు చేప పిల్లలను కొని చెరువులో విడుదల చేసే ఆర్థిక స్థోమత లేకపోవడంతో దళారులు పెట్టుబడులు పెట్టి చెరువులపై పెత్తనం చెలాయించేవారన్నారు. మత్స్యకారుల శ్రమను దోపిడీ చేసేవారన్నారు. శ్రమ మత్స్యకారులది లాభం దళారురులదిగా ఉండేదన్నారు. మత్స్యకారులు దళారులకు చేపలు అమ్మవద్దని స్వయంగా అమ్మి ఆర్థికంగా రాణించాలన్నారు. కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయ స్వామి, ఫిషరీష్ మాజీ అడిషనల్ డైరెక్టర్ శంకర్ నాయక్ రాథోడ్, వర్ని మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేష్ బాబాలతో పాల్గొన్నారు.


డీసీని కలిసిన నూతన కార్యవర్గం

నూతన కార్యవర్గం ఎన్నిక

సుభాష్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శులుగా అజిత్‌రావు, విక్రమ్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి విలాస్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా గంగాధర్, ఉపాధ్యక్షుడిగా భాస్కర్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మల్లేష్, జాయింట్ సెక్రెటరీగా వెంకటేష్, ట్రెజరర్‌గా ప్రమోద్, చైతన్య, ఈసీ మెంబర్‌లుగా దిలీప్, మధుసూదన్‌రావు, తేజస్విని, శరత్‌ను ఎన్నుకున్నారు. అనంతరం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌ను కలిశారు.

కమిషనరేట్ పరిధిలో పలువురు ఎస్సైల బదిలీలు

నిజామాబాద్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ సీపీ సాయిచైతన్య శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. నగరంలోని మూడవ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై 2గా పని చేస్తున్న కిరణ్ పాల్‌ను ముప్కాల్ ఎస్ హెచ్‌ఓగా బదిలీ చేశారు. ముప్కాల్ ఎస్‌హెచ్‌ఓగా పని చేసిన రజినీకాంత్‌ను ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ-1గా బదిలీ చేశారు. నగరంలోని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై1గా పని చేస్తున్న ఎండి షరీఫ్‌ను రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ-1గా బదిలీ చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ-1గా పనిచేస్తున్న ఆరిఫ్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం వీఆర్‌లో ఉన్న గంగుల మహేష్‌కు జక్రాన్ పల్లి పీఎస్‌కు బదిలీ చేశారు. జక్రాన్‌పల్లి ఎస్‌హెచ్‌ఓగా పనిచేస్తున్న మాలిక్ రెహమాన్‌కు వీఆర్‌కు కేటాయించారు.

డిచ్పల్లి పీఎస్‌కు మహమ్మద్ ఆరిఫ్ అటాచ్..

రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ వన్‌గా పనిచేసిన మహమ్మద్ ఆరిఫ్‌ను అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్‌లో భాగంగా డిచ్పల్లి పోలీస్‌స్టేషన్‌కు, నవీపేట ఎస్‌ఐగా పనిచేస్తున్న వినయ్‌ను నగరంలోని 6వ టౌన్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

చెకుముకి సైన్స్ సంబరాలు


సర్టిఫికెట్లను అందజేస్తున్న జనవిజ్ఞాన వేదిక సభ్యులు

సుభాష్‌నగర్, నవంబరు 21, (ఆంధ్రజ్యోతి): జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు శుక్రవారం నిర్వహించారు. నగరంలోని శంకర్ భవన్ ప్రభుత్వ పాఠశాలలో మండలస్థాయి టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పులి జైపాల్ మాట్లాడుతూ.. ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ పరిక్షల్లో నిజామాబాద్ నుంచి ప్రభుత్వ, గురుకుల, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు పండరి, శివ, శ్రీహరి, రాము, మల్లేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రేపు క్రికెట్ ఎంపికలు

సుభాష్‌నగర్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా అండర్ 14 క్రికెట్ ఎంపికలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం.వెంకటరెడ్డి తెలిపారు. జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ గిరిరాజ్ కళాశాల మైదానంలో ఉదయం 8 గంటల నుంచి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు 1-9-2011 తర్వాత జన్మించినవారే అర్హులు అని తెలిపారు. ఆసక్తిగలక్రీడాకారులు ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రం వెంట తెచ్చుకోవాలని కోరారు. మిగతా వివరాల కోసం 9493309972 నెంబర్‌కు ఫోన్‌చేసి తెలుసుకోవాలన్నారు.

రాజమౌళి బహిరంగ క్షమాపణ చెప్పాలి

ఇందూరు, నవంబరు 21, (ఆంధ్రజ్యోతి) : హిందూ మతం, హనుమంతుని గురించి ప్రముఖ తెలుగు దర్శకుడు ఎస్‌ఎస్ రాజమౌళి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని విశ్వహిందూ పరిషత్ ఆరోపించింది. ఈ మేరకు హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని వీహెచ్‌పీ ఇందూరు విభాగ్ కార్యదర్శి తమ్మలి కృష్ణ డిమాండ్ చేశారు. వారణాసి పేరును సినిమా టైటిల్‌గా ఉపయోగించడం, హిందూ ఇతిహాసాలను ఆధారంగా చేసుకుని భారీగా లాభాలు ఆర్జిస్తున్న రాజమౌళి ఇటీవలి వారణాసి సినిమా ఈవెంట్‌లో భగవంతునిపై విశ్వాసం లేదని, ప్రత్యేకంగా భక్తుల ఆదర్శ ప్రతిమ అయిన హనుమంతునిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం అసహ్యకరమని ఆయన మండిపడ్డారు. రాజమౌళి వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ ప్రకటించకపోతే, ఆయన సినిమాల ప్రదర్శనను అడ్డుకునే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. థియేటర్ల యజమానులు కూడా రాజమౌళి సినిమాలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. హిందూ మతంపై సెలెబ్రిటీలు మాట్లాడేటప్పుడు బాధ్యతగా, ఆలోచించి వ్యాఖ్యలు చేయాలని తమ్మలి కృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్, జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, కోశాధికారి నాంపల్లి శేఖర్ జి, జిల్లా సహ కార్యదర్శి దాత్రిక రమేష్, జిల్లా సేవా ప్రముఖ్ రాంప్రసాద్ చటర్జీ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విశ్వహిందూ పరిషత్ నాయకుడు తమ్మలి కృష్ణ

రేపటి నుంచి ఓపెన్ యూనివర్సిటీ తరగతులు

నిజామాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ 1,3, 5వ సెమిస్టర్ తరగతులు ఈనెల 23న ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం కానున్నాయి. పీజీ రెండో సంవత్సరంలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు, ఎంబీఏ (సెమిస్టర్-1) విద్యార్థులకు కూడా తరగతులు నిర్వహించనున్నారు. అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు ఈ ఆదివారం నిర్వహించే తరగతులకు తప్పకుండా హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామ్మోహన్ రెడ్డి, అధ్యయన కేంద్రనం కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రంజిత ఆదేశించారు. ఇతర వివరాలకు 7382929612 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

మహాలక్ష్మీ నమోస్తుతే..

ఎడపల్లి, నవంబరు21(ఆంధ్రజ్యోతి): మండలంలోని జైతాపూర్‌లోని శ్రీ మహాలక్ష్మి ఆలయ మొదటి వార్షిక వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, పూజలు చేశారు. ఉదయం గణపతి పూజతో పాటు ఆలయ ప్రాంగణంలో హోమం, అనంతరం కుంకుమ పూజా, అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపూరు సాయరెడ్డి, కనకయ్య, రాజ శేఖర్, రాజ్ కుమార్, చంద్రం, నర్సయ్యతో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దేవాది దేవా... శ్రీ వేంకటేశా..

భీమ్‌గల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సబ్ స్టేషన్ వెనకాల గల చొక్కాయ్య గుట్టపై ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం మొదటి రోజు వెంకటేశ్వర స్వామిని గ్రామాలయం నుంచి మహిళలు మంగళ హారతులు, బాజా భజంత్రీల నడుమ ఊరేగింపుగా చొక్కయ్య గుట్టకు తీసు కెళ్లారు. శనివారం ప్రాభోధిక విశ్వ క్షేణవిధి, అభిషేకం, ఎదుర్కోలు, వెంకటేశ్వర స్వామి మహోత్సవం, 23న సత్యనారాయణ వ్రతం సహస్ర పారాయణం తదితర కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్నదానం కూడా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

అమ్మలగన్న అమ్మ..

భీమ్‌గల్ రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన మండలంలోని బడా భీమ్‌గల్‌లో కొలువైన పెద్దగంటి ఎల్లమ్మ తల్లి ఆలయంలో నూతన విగ్రహం పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభయ్యాయి. నూతన ఎల్లమ్మ తల్లి విగ్రహానికి గంగా నీటితో అభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. అనంతరం ఎల్లమ్మ తల్లి ఆలయంలో మహా గణపతిపూజ, పుణ్యా హవచనం, అగ్ని ప్రతిష్ఠ గణపతిహోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఆది వారం ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠ నిర్వహిస్తామని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వచ్చి ఎల్లమ్మ తల్లికి మొక్కులు తీసుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.


అవార్డును అందజేస్తున్న డాక్టర్ కవిత

కోచ్ నాగరాజుకు అభినందన

సుభాష్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): అన్‌సంగ్ గురు అవార్డు గ్రహీత నాగరాజును ఫుట్‌బాల్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కవితరెడ్డి అభినందించారు. జిల్లాకేంద్రంలో డాక్టర్ కవితరెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామీణ స్థాయిలో యువ క్రీడాకారులను తీర్చిదిద్దడంలో కోచ్ నాగరాజు సేవలు మరువలేనివని కవితారెడ్డి పేర్కొన్నారు.

26న ద్విచక్రవాహన ర్యాలీ

నిజామాబాద్ రూరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి) రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 26న ఎస్‌కెఎం ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీని ర్వహిస్తున్నట్లు ఎస్‌కెఎం నాయకులు పెద్ది వెంకట్రాములు తెలిపారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఎన్ఆర్ భవన్‌లోని ఎస్‌కెఎం జిల్లా సమావేశం నిర్వహించారు.

డబ్బులివ్వాలని ఎక్సైజ్ సీఐకి బెదిరింపులు

(5వ పేజీ తరువాయి)

సీఐ స్వప్నకు పలు మార్లు ఫోన్ చేశాడు. తనకు డబ్బులివ్వాలని, లేకుంటే ఏసీబీకి ఫిర్యాదు చేస్తానని బెదిరించాడు. దీంతో సీఐ స్వప్న నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, ఈఎస్ మల్లారెడ్డికి సమాచారం అందించారు. పోలీసు కమిషనర్ సాయి చైతన్యకు లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేశారు. 3వ పట్టణ పోలీసులు దానయ్యగౌడ్‌పై కేసు నమోదు చేశారు. దానయ్యగౌడ్ గతంలోనూ పలువురు ఆబ్కారీ అధికారులను బెదిరించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

దిద్దుబాటలో ఆర్టీసీ

(5వ పేజీ తరువాయి)

వీటితోపాటు ఎలక్ట్రిక్ బస్సుల్లో ఎస్‌ఓఎస్‌ను ఏర్పాటు చేశారు. మూడుసార్లు ఎస్‌ఓఎస్‌ను నొక్కితే బస్సు ఆటోమెటిక్‌గా ఆగిపోయేలా ఏర్పా టు చేశారు. దీంతోపాటు అత్యవసర సమయాల్లో పుష్ బటన్ నొక్కితే మొత్తం బస్సు నిలిచిపోయేలా నూతన టెక్నాలజీ కల్పించారు. అత్యవసర సమ యాల్లో హామర్లతో కిటికి అద్దాలు బద్దలుకొట్టి బయటపడేందుకు ఏర్పాట్లు చేశారు.

కనిపించని ఫస్ట్ ఎయిడ్ కిట్లు..

అనుకోని ప్రమాదాలు జరిగితే ప్రథమ చికిత్స కోసం ఏర్పాటు చేసిన ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఆర్టీసీ బస్సుల్లో కానరావడం లేదు. నూతన బస్సుల్లో అరకొరగా కిట్లను ఏర్పాటుచేసి చేతులు దులుపుకొంటున్నారు. బస్సులలో ఫస్ట్ ఎయిడ్ కిట్ బాక్స్‌లు ఖాళీగా దర్శనం ఇస్తున్నాయి. వాటి స్థానంలో ఇతరాత్ర సామగ్రిని ఉంచుతున్నారు.

కౌలు రైతులకు కొనుగోలు అనుమతులు

సుభాష్‌నగర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు ఓటీపీ ద్వారా కొనుగోలు అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మార్క్‌ఫెడ్ మేనేజర్ మహేష్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 8 సోయాబీన్, 33 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరణ జరుగుతుందన్నారు. రైతులు సోయాబీన్, మొక్కజొన్న నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మద్దతు ధర పొందాలని సూచించారు.

సినిమా గైడ్

దేవి : రాజు వెడ్స్ రాంబాయి (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ప్రేమంటే (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : దేదే ప్యార్‌దే-2 (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహాల్ : సీసురోడ్ ఆఫ్ రివేంజ్ (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 : కల్కి వనం (10.45)
: 12 ఏ రైల్వే కాలని (1.30, 7.30, 10.20)
: పాంచ్ మినార్ (4.30)
స్క్రీన్-2 : రాజు వెడ్స్ రాంబాయి (11.00)
: ప్రేమంటే (1.30, 4.30, 7.20, 10.20)
స్క్రీన్-3 : ది గర్ల్‌ఫ్రెండ్ (1.45, 7.30)
: రాజు వెడ్స్ రాంబాయి (4.30, 10.20)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్క్రీన్-1 : 12 ఏ రైల్వే కాలని (10.55, 4.40, 10.20)
: విక్డ్ ఫర్ గుడ్ (ఇంగ్లీష్ 3డి) (1.40, 7.20)
స్క్రీన్-2 : 120 బహద్దూర్ (హింది) (11.00, 4.55, 10.50)
: ప్రేమంటే (2.00, 7.55)
స్క్రీన్-3 : సిస్సు రోడ్ టూ రివేంజ్ (12.20, 5.20)
: ఇట్లు మీ వెదవ (2.30) : పాంచ్ మినార్ (7.30)
: ది గర్ల్‌ఫ్రెండ్ (10.20)
స్క్రీన్-4 : మస్తీ-4 (హింది) (11.05, 7.40)
: రాజు వెడ్స్ రాంబాయి (2.10)
: కల్కి వనం (5.00) : దేదే ప్యార్‌దే-2 (హింది) (10.45)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,25,500	రూ.1,15,625	రూ.1620

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.150	రూ.260	రూ. 280
వెన్‌కాబ్(కిలో)	రూ.160	రూ.270	రూ. 290

